# ఇటు రెడ్యానాయక్..
# అటెవరు..!?

ఇప్పటికే నియోజకవర్గాన్ని చుట్టేసిన ఎమ్మెల్యే

సిద్దంకాని ప్రతపక్ష టీం మెంబర్లు

కాంగ్రెస్ లో కొనసాగుతున్న కొట్లాట

ఈ సారీ భారీ మెజార్టీతో గెలుపంటున్న రెడ్యా



8లో


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

*Evening Daily*

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 56 మంగళవారం | 22 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


# పోచంపల్లి..
# ఐతే ఓకే..







**ఆలోచనల్లో బిఆర్ఎస్ అధిష్ఠానం**

**జనగామ టికెట్ పై వీడని పీటముడి**

**పల్లా, ముత్తిరెడ్డి మధ్య వర్గపోరుతో తెరపైకి శ్రీనివాస్ రెడ్డి**

**టికెట్ కోసం ఇరువురి మధ్య మాటల తూటాలు**

**మరో పది రోజులు ఉత్కంఠే..**

బీఆర్ఎస్ శాసన సభ ఎన్నికల శంఖారావాన్ని పూరించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 12 నియోజకవర్గాలుండగా.. అందులో జనగామ మినహా మిగిలిన 11 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. అయితే జనగామలో కొద్ది రోజులుగా సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మధ్య టికెట్ పంచాయితీ సాగుతోంది. ఇరువురి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. పచ్చ గడ్డి వేసినా భగ్గుమంటోంది. ఇలాంటి సమయంలో వీరిద్దరిలో ఎవరికో ఒకరికి టికెట్ కేటాయించడం ద్వారా పార్టీని రెండుగా చీల్చే కంటే సౌమ్యుడు, మృధుస్వభావి, అన్నా అంటే నేనున్నా.. అనే వ్యక్తిత్వం ఉన్న పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డివైపే అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. పోచంపల్లికి టికెట్ కేటాయిస్తే విజయం నల్లేరుమీద నడకే అంటున్నారు. అయితే కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నందున మరో పది రోజుల పాటు ఇక్కడ ఉత్కంఠ కొనసాగనుంది.

వివరాలు 2లో..

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



8లో

# వృద్ధుల కోసం 'హెూం ఓటింగ్'

ఈ ఎన్నికల నుంచే ప్రారంభం, కలెక్టర్ ప్రావీణ్య

# ప్రజాసేవకు పునరంకితమవుతా..

అభివృద్ధి చూడలేని కబోదులు ప్రతిపక్షాలు

పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటా

పశ్చిమలో మరోమారు గులాబీ జెండా ఎగరేస్తాం

ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



8లో..




2లో

# అక్రమార్కులకే టికెట్లు

అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించాలి

తమిళనాడు ఎమ్మెల్యే సరస్వతి